# శ్రామిక వర్గానికి ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు కార్మికులారా ఏకంకండి



**ఏఐఎఫ్ టి యు నాయకులు చంద్రగిరి శంకర్.**

**భూపాలపల్లి ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర నాయకులు ఏఐఎఫ్టియు కామ్రేడ్ చంద్రగిరి శంకర్ మే డే 140 వ ప్రపంచ కార్మిక దినోత్సవ ని పురస్కరించు కొని కార్మిక శ్రామిక వర్గానికి శుభాకాంక్ష లు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

...కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం కార్మి కుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను మార్చి కార్పొరేట్లకు వారి ఆస్తుల ను పెంపొందించు కోవడానికి రూపొం దించాయి కేంద్ర ప్రభుత్వం రంగా సం స్థలైన విమానాయం నౌకాయానం రైల్వే బుకింగ్ ఎల్ఐసి డిఫెన్స్ బొగ్గు భూగర్భ ఖనిజ సంపద కార్పోరేట్లకు శక్తులకు దోచిపెట్టడాన్ని ఆవేదన వ్యక్తం చేశారు 8 గంటల పని దినం రద్దుచేసి 12 గంటల పని విధానం తెచ్చిపెట్టడాన్ని ఉత్పత్తిలో సర్వీసులో సేవరంగాల్లో మరో మనుషు లను తెచ్చే విధానాన్ని రద్దు చేయాలని కార్మిక హక్కుల కోసం పోరాడాలని కోరు చున్నాను

సింగరేణి కార్మిక వర్గానికి శ్రామిక వర్గానికి ప్రపంచ కార్మిక దినో త్సవ శుభాకాంక్షలు తెలుపుతూ విప్లవ అభివందనాలు తెలియజేశారు.

# సంగీత ఆత్మహత్యకు కారణమైన వ్యక్తులను అరెస్టు చేయాలి.



**టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్.**

**భూపాలపల్లి ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి.):**

భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టే బుల్‌గా విధులు నిర్వహిస్తున్న సాధు సంగీత ముదిరాజ్ అనే మహిళ ఇటీవల ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే, సంగీత ఆత్మహ త్యకు కారణమైన వ్యక్తులను ఇప్పటివ రకు అరెస్ట్ చేయకపోవడం తీవ్రంగా ఖండనీయమని పలువురు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భం గా తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూ పాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ హనుమకొండలోని సాధు సంగీత కుటుంబాన్ని వారి నివాసంలో కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి మనోధైర్యం చెప్పి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం రవి పటేల్ మాట్లాడు తూ— రాష్ట్రంలో ఒక మహిళ కాని స్టేబుల్‌కే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలో చించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక బీసీ మహిళ ప్రాణాలు కోల్పోయి నా, ఇప్పటివరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం పోలీస్ వ్యవస్థ వైఫ ల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఆధునిక సాంకేతికత ఉన్నప్పటికీ నిందితులు స్వేచ్ఛగా తిరగడం ఆం దోళనకరమని పేర్కొన్నారు.సాధు సంగీత ఆత్మహత్యకు కారణమైన ప్రతి ఒక్కరిని వెంటనే అరెస్ట్ చేసి, చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే బాధిత కుటుంబానికి ఆర్థికం గా న్యాయం చేయాలని ఆయన డి మాండ్చేశారు.ఈ డిమాండ్లు నెరవేర్చే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపా రు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా నాయకులు మోటపోతుల సమ్మయ్య, వైద్య లక్ష్మణ్ పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న బాపు శర్మ ను పరామర్శించిన మంత్రి



**మహాదేవపూర్ ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి)**

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన హనుమాన్ టెంపుల్ అయ్యగారు బాపు శర్మ ను గురువారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించారు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతూన్న కాళేశ్వ రం హనుమాన్ టెంపుల్ పురోహితుడు మాడుగుల బాపు శర్మ ను నిమ్స్ హాస్పి టల్ కి వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ లను ఆదేశించారు వారితో కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ తోపాటు వారి కుటుంబసభ్యులు ఉన్నారు.

# మహిళ కానిస్టేబుల్‌కే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి.?



**భూపాలపల్లి ఏప్రిల్ 30 (వుదయం విలేకరి)**

రాష్ట్రంలో ఒక మహిళ కానిస్టేబుల్‌కే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థి తి ఎలా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అన్నారు గురువారం హనుమకొండలోని సాధు సంగీత కుటుం బాన్ని వారి నివాసంలో కలిసి పరామర్శించా రు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి మనోధైర్యం చెప్పి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక మహిళ కాని స్టేబుల్‌కే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక బీసీ మహిళ ప్రాణాలు కోల్పోయినా, ఇప్పటివరకు బా ధ్యులపై చర్యలు తీసుకోకపోవడం పోలీస్ వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని విమ ర్శించారు. ఆధునిక సాంకేతికత ఉన్న ప్పటికీ నిందితులు స్వేచ్ఛగా తిరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు.సాధు సంగీత ఆత్మహత్యకు కారణమైన ప్రతి ఒక్కరిని వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరం గా కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే బాధిత కుటుంబానికి ఆర్థికంగా న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ డిమాండ్లు నెరవేర్చే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా నాయకులు మోటపోతుల సమ్మయ్య, వైద్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో దొంగ ను అరెస్టు చేసిన కేయూసి పోలీసులు




**హసన్ పర్తి ఏప్రిల్30 (వుదయం ప్రతినిధి):**

ఆటో దొంగతనం చేసిన నేరస్తుడిని కేయూసి పోలీసులు అరెస్టు చేసి రూ. 50 వేల విలువ గల ఆటోను రికవరీ చేసినట్లు కేయూసి ఇన్స్పె క్టర్ ఎస్. రవికుమార్ తెలిపారు. నేరస్తుడి వివరాలు నేరస్తుడి పేరు: పల్లకొండ రాజ్ కుమార్, తండ్రి: ఓదెలు, వయస్సు: 29 సంవత్సరాలు, కులం: ఎరుకల, వృత్తి: ఆటో డ్రైవర్, మల్కపూర్ గ్రామం, రామగుండం మండలం, పెద్దపల్లి జిల్లా కు చెం దినవాడు. కేయూసి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్.రవి కుమార్ తెలిపిన కేసు వివరాల ప్రకారం గత సంవత్స రం 2025 అక్టోబర్ నెలలో జరిగిన ఆటో దొంగతనం కేసులో ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని ఉపయోగించి నే రస్తుడిని పట్టుకొని ఆటోను రికవరీ చేసి, రిమాండ్ కు తరలించచారని తెలిపారు. నేరస్తుడు 2025 అక్టోబర్ లో భారీ వర్షాలు కురిసిన సమయంలో నేరస్తుడు రెండు, మూడు రోజుల పాటు పెగడపల్లి డబ్బాల ఏరియాలో ఉంటూ గుండ్ల సింగారం రోడ్డులో ఉన్న సుందరయ్య నగర్ కాలనీ లో ఇంటి ముందు పార్కింగ్ చేసిన ఆటో నెంబర్ AP36TA4027 గల ఆటో ను దొంగతనం చేయుటకు రెక్కి చేసి వర్షాలు తగ్గడంతో తేది: 30102025 వ రోజు ఉదయం 05:00 గంటల సమయంలో దొంగతనం చేసి తన గ్రామానికి తీసుకొని వెళ్లి కిరాయిల కు నడుపుతున్న క్రమంలో నేరస్తుడిని పట్టుకోవడం జరిగింది.

ఈ కేసును చేధించిన కేయూసి ఎస్ఐ విజయ్ కుమార్, ఏఏఓ సల్మాన్ పాషా, క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్స్ అహ్మద్ పాషా, నర్సింగ రావు, రవి ప్రసాద్, కానిస్టేబుల్స్ రా జశేఖర్, జితేందర్ లను ప్రత్యేకంగా కేయూసి ఇన్స్పెక్టర్ ఎస్. రవి కుమార్ అభినందించారు.

# ఉచిత కరాటే శిక్షణ శిబిరం




**ఆత్మ రక్షణకు ఆత్మ విశ్వాసానికి మానసిక ఉల్లాసానికి కరాటే అవసరం. క్రియేటివ్ కరాటే వ్యవస్థాపకుడు మాడ సంపత్..**

**పరకాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగాన్ని ప్రో త్సహించుటకు గాను వేసవిలో వివిధ క్రీడలను జిల్లా యువజన సమాఖ్య హనంకొండ వారి ఆధ్వర్యంలో యువతకు నేర్పించడం కోసం ప్ర తిష్టాత్మకంగా పరకాల పట్టణంలో టైక్వాండో కరాటే లో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు

కరాటే శిక్షణ మే ఒకటి నుండి జూన్ 10 వరకు నిర్వహిస్తారని కరాటే కోచ్ మాడ సంపత్ తెలిపారు. ఈ అవకాశాన్ని పరకాల ప్రాంతంలోని యువకులు బాలబాలికలు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఆరోగ్యానికి ఆత్మ రక్షణకు శరీరా దా రుఢ్యానికి ఆత్మవిశ్వాసానికి, మానసిక ఉల్లాసనికి ప్రతి ఒక్కరు నేర్చుకోవలిసిన విద్య కరాటే ఈ కార్యక్రమాన్ని పరకా లలో బి.యస్.యన్.ఎల్ (BSNL) కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 5.30 నుండి 7.30 వరకు క్రియేటివ్ కరాటే డో ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ ఉంటుందని ఆ క్లబ్ వ్యవస్థాప కులు మాడ సంపత్ బ్లాక్ బెల్ట్ 7 వ డాన్ తెలిపారు. క్లబ్ సీనియర్ మాస్టర్స్ మహ్మద్ జహీద్, బొట్ల స్వామి, డాక్టర్ వి శ్వశ్రీ మాడ, మాడ బన్నీ, సాయి చరణ్, సాయితేజ్ ల ఆధ్వర్యంలో ప్రతి రోజు కరాటే తరగతులు జరుగుతాయి. గత 35 సంవత్సరాల నుండి విజయవం తంగా శిక్షణ ఇస్తున్న మా క్లబ్ ప్రత్యేక తలు సింగిల్‌డబుల్ నాన్ చాక్స్, స్టిక్ ,స్వాడ్స్ మరియు సెల్ఫ్ డిఫెన్స్ లో శిక్షణ ఉంటుంది. 4 సంవత్సరాల బాల బాలిక లకు మా ప్రత్యేక శిక్షణ ఉంటుంది. ఈ అవకాశాన్ని పరకాల తదితర గ్రామాల వారు వినియోగిచుకోవాలని కోరారు.

# అంటరానితనాన్ని రూపుమాపేందుకే పౌర హక్కుల దినోత్సవం




**తహశీల్దార్ సత్యనారాయణ స్వామి**

**మహాదేవపూర్ ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):**

అంటరానితనాన్ని రూపుమాపేందుకే ప్రభుత్వం పౌర హక్కుల దినోత్సవ కార్య క్రమాలు చేపడుతుందని మహాదేవపూర్ తహశీల్దార్ సత్యనారాయణ స్వామి అన్నారు గురువారం మహాదేవపూర్ మం డలంలోని బీరసాగర్ గ్రామంలో అధికా రుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్య క్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ స్వామి ప్రజలకు పౌర హక్కుల గురించి అవగాహన కల్పిస్తూ మాట్లాడుతూ అంట రానితనాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రతి నెల ఓ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏందంటే అం టరానితనాన్ని నిర్మూలించడానికి ప్రజల కు అవగాహన కల్పించడం జరుగుతుం దని అన్నారు ప్రతీ పౌరుడికి సమాజంలో సమాన హక్కులు రాజ్యాంగం కల్పిం చిందన్నారు. కుల మత వర్ణ భేదాలను నిర్మూలించాలన్నారు. చట్టాలు అందరికీ సమానం అనే విషయాన్ని గుర్తు ఉంచుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి తోపాటు అధికారులు పలువురు ప్రజా సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రాన్ని డివిజన్ పరిధిలో ఏర్పాటు చేయాలి



**తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు.**

**పరకాల ఏప్రిల్ 30 ((వుదయం ప్రతినిధి):**

హనుమకొండ జిల్లాకు మంజూరైన కృషి విజ్ఞాన కేంద్రం (KVK) పరకాల డివిజన్ పరిధిలో ఏర్పాటు చేస్తే 100కి పైగా గ్రామాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... పరకాల ని యోజకవర్గ పరిధిలో కృషి విజ్ఞాన కేం ద్రాన్ని (కేవీకే) ఏర్పాటు వల్ల రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుం దని, నూతన విత్తనాలు, పంటల సంరక్షణ పద్ధతులు, ఎరువుల సరైన వినియోగం వంటి అంశాలపై శిక్ష ణలు అందుతాయని అన్నారు. దీని ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా బలపడతారని పేర్కొన్నారు.అలాగే పంటలలో వచ్చే వ్యాధులు, పురుగుల నివారణకు తక్షణ సలహాలు లభిస్తాయని, రైతులు తమ సమస్యలను నేరుగా నిపుణులతో చర్చించి పరిష్కారాలు పొందగల రని చెప్పారు. పశుసంవర్ధక, పౌల్ట్రీ, తోటపంటలు వంటి అనుబంధ రంగాలలో కూడా అవగాహన పెరిగి రైతుల ఆదాయం విస్తరిస్తుందని వివరించారు.కేవీకే ద్వారా రైతులకు మట్టి పరీక్షలు, వాతావరణ సమాచా రంపై అవగాహన, పంటల ప్రణాళి కలో మార్గదర్శనం లభించడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయ ని ఆయన తెలిపారు. హనుమకొండ జిల్లాకు మంజూరైన కృషి విజ్ఞాన కేంద్రాన్ని పరకాల డివిజన్లో ఏర్పాటు చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే ప్రజాప్ర తినిధులు ఉన్నత అధికారులు సహక రించాలని కోరారు.

# వేలం పాట ద్వారా వెంకన్నకు రూ.8,65000 లక్షల ఆదాయం



**నర్సింహులపేట,ఏప్రిల్30 (వుదయం ప్రతినిధి)**

మహబూబాబాద్ జిల్లా నర్సింహు లపేట మండల కేంద్రంలోని ఇంద్ర కీలాద్రి పర్వతంపై వెలసిన శ్రీ వెంక టేశ్వర స్వామి ఆలయానికి సంబం ధించిన బహిరంగ వేలం పాటలను జిల్లా దేవదాయ శాఖ పరిశీలకురాలు నందనం కవిత,ఈవో వెంకట్రావు,చై ర్మన్ విజయపాల్ రెడ్డి పర్యవేక్షణలో గురువారం నిర్వహించారు.ఆలయ మందిరంలో కొబ్బరికాయలు అమ్ము కోవడానికి మండల కేంద్రానికి చెందిన షేరు గోపి రూ.5,65000 లక్షలకు బహిరంగ వేలంపాటను దక్కించుకు న్నారు.తలనీలాల ప్రోగు చేసుకొనుటకు మరియు కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకు నేటకు గుంటూరు జిల్లాకు చెందిన రా మకృష్ణ రూ.300000 లక్షలకు వేలం పాటను దక్కించుకున్నారు.మొత్తానికి వెంకన్న ఆలయానికి రూ.8,650000 లక్షల ఆదాయం సమకూరింది.ఈ కా ర్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మధు సూదన్,గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య,ఆలయ జూనియర్ అసిస్టెం ట్ మార్గ శేఖర్ పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు



**భూపాలపల్లి ఏప్రిల్ 30 (వుదయం విలేకరి)**

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా విశిష్ట సేవలు అందించి, ప్రస్తుతం భూపాలపల్లి హెడ్‌క్వార్టర్స్‌లో ఏఆర్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందుతున్న అల్లం వేణుగోపాల్,

జిల్లా పోలీసు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న బందెల కిష్టయ్య జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ వేణుగోపాల్ కు, కిష్ట య్య కు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. పోలీస్ శాఖలో వారు 36 సంవత్సరాల పాటు నిబద్ధతతో, క్రమశి క్షణతో అందించిన సేవలు ప్రశంసనీయ మని కొనియాడారు. వారి సేవలు శాఖకు ఆదర్శప్రాయమని తెలిపారు అలాగే పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ రత్నం, ఎం .టి.ఓ ఆర్.ఐ పూర్ణచందర్, వెల్ఫేర్ ఆర్.ఐ సంతోష్ కుమార్, డిపిఓ ఏ ఓ, ఫర్హానా, కుటుంబ సభ్యులు, పోలీసు పాల్గొన్నారు.

# డీజే లతో దుష్ప్రభావాలు రోడ్డు ప్రమాదాలతో జాగ్రత్త




**సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత మహాదేవపూర్ సి ఐ వెంకటేశ్వర్లు**

**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 30 (వుదయం జిల్లా ప్రతినిధి)**

ప్రజలు ప్రశాంతమైన వాతావరణం లో జీవనం కొనసాగించే విధంగా ఎలాంటి అసాంఘిక సంఘటనలు చోటు చేసుకోకుండా మహాదేవ పూర్ ఉమ్మడి మండలంలో సీఐ వెంకటేశ్వర్లు ప్రత్యేక దృష్టి సారించి తనదైన శైలిలో ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ యువత క్రీడల వైపు ఆసక్తి చూపే విధంగా క్రీడలను ఏర్పాటు చేస్తూ సమాజం పై అందరికీ బాధ్యత ఉంటుందని సమాజంలో ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్య వహరించాలనే విధంగా సిఐ వెంకటే శ్వర్లు అహర్నిశలు కృషి చేస్తున్నారు దానిలో భాగంగా డీజే లతో అనేక దు ష్ప్రభావాలు ఏర్పడతాయని టు టైర్ సీటింగ్ వల్ల ప్రయాణాలు ప్రమాదక రంగా ఉంటాయని సీఐ వెంకటేశ్వర్లు ఈ మేరకు గురువారం డీజే లు, టూ టైర్ సీటింగ్ వల్ల జరిగే ప్రమాదాలు దుష్ప్రభావాలపై పోస్టర్లను విడుదల చేశారు. డీజే లతో శబ్ద కాలుష్యం ప్రస్తుతం సమాజంలో ఒక తీవ్రమైన సమస్యగా మారిందని పెళ్లిళ్లు, ఉత్సవా లు, ఊరేగింపుల పేరుతో మితిమీరిన శబ్దంతో డీజేలను ఉపయోగించడం వల్ల పర్యావరణానికి, మానవ ఆరోగ్యా నికి, జంతువులకు తీవ్ర హాని కలుగు తోందని అన్నారు.అధిక శబ్దాల వల్ల వినికిడి శక్తి తగ్గిపోవడం, శాశ్వత చెవుడు, అధిక రక్తపోటు గుండెపోటు, తీవ్రమైన మానసిక ఒత్తిడి, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తుతాయని చిన్న పిల్లలు, వృద్ధులు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ భారీ శబ్దాల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,కొన్నిసార్లు మర ణించడం కూడా జరుగుతోందని నివాస ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో డీజేలు మోగించడం వల్ల ప్రజల ప్రశాంతత దెబ్బతింటుందని డీజే ల వాడకం తగ్గించాలని అలాగే టు టైర్ సీటింగ్ తో రోడ్డు ప్రమాదాల గురించి చట్టాలను గౌరవించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఏదైనా సమస్య ఎదురైతే స్థానికంగా పోలీసు లకు సమాచారం అందించాలని లేదా 100కు డయల్ చేయాలని పోస్టర్లను విడుదల చేశారు. మరోవైపు నిబద్ధత తోసిఐ వెంకటేశ్వర్లు సేవలు అందిస్తు న్నారని ప్రజలు అభినందిస్తున్నారు.

# ఆర్టీసీ విలీన అపాయింటెడ్ డేట్ జూన్ 2న ప్రకటించాలి.



**టీజేఎంయు నర్సంపేట సెక్రెటరీ గొల్లనకొండా వేణు.**

**నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 30**

ఆర్టీసీ ప్రభుత్వ విలీన అపాయింటెడ్ డేట్‌ను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న ప్రకటించాలని టీజేఎంయూ నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులు ముందుగా విలీనాన్నే కోరుకుంటున్నారని, యూనియన్ ఎన్నికలకు ప్రాధాన్యం ఇవ్వడం సరైంది కాదని అన్నారు. విలీన కమిటీని త్వరగా ఏర్పాటు చేసి నివేదిక సమర్పించి ప్ర క్రియ పూర్తి చేయాలని కోరారు. అలాగే, ఆర్టీసీ విలీనం కోసం బలిదానం చేసిన శంకర్ గౌడ్ స్మారకంగా నర్సంపేట డిపోలో విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు బస్టాండ్‌కు "శంకర్ గౌడ్ ప్రయాణ ప్రాంగణం"గా పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని వేణు కోరారు.

# పదవ తరగతి మార్కుల రీకౌంటింగ్ రీవెరిఫికేషన్ కు అవకాశం

**జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్**

**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 30(వుదయం జిల్లా ప్రతినిధి)**

పదవ తరగతి మార్చి 2026 పరీక్షల ఫలితాల ప్రకటనకు అనుసంధానంగా మార్కుల రీకౌంటింగ్ మరియు రీ వెరి ఫికేషన్ కు సంబంధించిన షెడ్యూల్ ని ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ గురువారం ఒక ప్ర కటనలో తెలియజేశారు. ఏప్రిల్ 30వ తేదీ నుండి మే 14వ తేదీ వరకు ఆన్లైన్లో https://bse.telangana.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మార్కుల రీకౌంటింగ్ కొరకు రు.500/ రీ వెరిఫికేషన్ కొరకు ప్రతి సబ్జెక్టుకు రు.1000/ చెల్లించాలని తెలియజేశా రు పూర్తి వివరాలకు https://bse. telangana.gov.in వెబ్సైట్ను సందర్శిం చాలని డిఇఓ తెలిపారు. రీకౌంటింగ్ / రీ వెరిఫికేషన్ కొరకు ఆన్లైన్ చలాన్, హాల్ టికెట్ జిరాక్స్, హెడ్మాస్టర్ సంతకం చేసిన కంప్యూటర్ మార్క్స్ మెమో, అప్లికేషన్ పై ఫోటో అతికించి ప్రధానోపాధ్యాయులు సంతకం చేయించిన కాపీ మరియు రెండు ఏ4 కవర్లు జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో సమర్పించాలని వారు తెలియజేశారు

# వరికోత యంత్రాల డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన తహసిల్దార్ రమేష్



**ఖానాపురం, ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి)**

మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యా లయంలో గురువారం వరికోత మిషన్ డ్రై వర్లకు ఏజెంట్లకు తహసిల్దార్ నంగునూరి రమేష్ ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడు తూ వరికోత మిషన్ డ్రైవర్లు రైతుల పంట పొలమును కోసేటప్పుడు తీసుకోవా ల్సిన జాగ్రత్తలను తప్పక పాటించాలని తెలుపుతూ, యంత్రాలతో వరి కోసేటప్పు డు డ్రైవర్లు రైతుల ధాన్యంలోకి తాలుపో ల్లు రాకుండా శుభ్రంగా వరి పంటను కోసే విధంగా డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ, పంట పొలంలో మిషన్ వరి కోసేటప్పుడు మిషన్ చుట్టుపక్కల ఎవరు ఉండకుండా డ్రైవర్ జాగ్రత్త పడాలి తెలుపుతూ, రైతులు కూడా వరి కోసే యంత్రము పంట పొలంలో ఉన్నప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు తాహసిల్దార్ తెలుపుతూ,

అలాగే ఏజెంట్లు కూడా రైతులతో మాట్లాడి రైతుకు మిషన్ యజమాని, ఏజెంట్ నష్టపోకుండా సమన్వయంతో రైతుల పంట పొలాలను శుభ్రంగా కోసే విధంగా ఏజెంట్ ఉండాలని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో ఆంజనేయు లు, డివిజన్ ఆత్మ చైర్మన్ యడ్ల బిక్షంరెడ్డి, ఏవో భోగ శ్రీనివాస్. వరికోత మిషన్ డ్రైవ ర్లు ఏజెం పాల్గొన్నారు.

# జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డును అందుకున్న చెలిమల్ల గణేష్.




**జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డును అందజేసి న మానవ హక్కుల సంఘం.**

**నర్సింహులపేట ఏప్రిల్ 30 (ఉదయం ప్రతినిధి):**

నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో మహ నీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మానవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల్లో సామాజిక సేవలు, సామాజిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తుల ను గుర్తించి వారికి "జ్ఞాన సూర్యుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అవార్డు"ను అందజేసి అత్యున్నత ప్రతిభ పురస్కారంతో సత్కరిం చారు.ఇందులో భాగంగా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన చెలిమల్ల గణేష్ గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో వివిధ కార్యక్రమాలను చురుకుగా నిర్వ హిస్తూ ప్రజలతో మమేకమై, ప్రతిక్షణం ప్రజా సంక్షేమం కోసం కృషి చేసినందుకు ఆయనను "జ్ఞాన సూర్యుడు బాబాసా హెబ్ అంబేద్కర్ అవార్డు"తో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న సామాజిక కార్యకర్తలను ప్రోత్సహించడం చాలా ముఖ్యమని,డా. బి.ఆర్.అంబేద్క ర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం,న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్య క్రమంలో హైకోర్టు అడ్వకేట్ శ్రీని వాస రావు,డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్, ఎక్సైజ్ అడిషనల్ ఎస్పి రవి కిరణ్, ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ పిరయ్య, పొన్నాల యోగేందర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర బీమా నాయక్, బి సి సంఘం ప్రెసిడెంట్ వేముల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# ఉచిత యోగ శిక్షణ తరగతులకు విశేష స్పందన

**వుదయం సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్: 30**




వేసవి సెలవుల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శ్రీ వాసవి సేవా సమితి సహకారంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణా కేంద్రానికి విశేష స్పందన లభిస్తోంది. ఈనెల 26న ప్రారంభమైన ఉచిత యోగా శిక్షణ తరగతులు మే నెల 10తో ముగియనున్నాయి. గురువారంతో 5వ రోజు శిక్షణ తరగతులకు సుమారు 100 మంది విద్యార్థులు హాజరై ఉచిత యోగ శిక్షణలో ఆరోగ్యపరమైన మెళుకువలు నేర్చుకుంటున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉచిత శిక్షణా తరగతులకు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు యోగా గురువు చాడా పాపిరెడ్డి తో పాటు సహాయకులుగా ట్రైనర్స్ సుదర్శన్ రెడ్డి,మమత, దివ్య,నాగరాజు, అజయ్ లు విద్యార్థులకు వివిధ యోగాసనాలు నేర్పుతున్నారు. ముఖ్యంగా విద్యార్థుల కు జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు ఈ శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా యోగా గురువు చాడపాపిరెడ్డి మాట్లాడుతూ... అన్ని వయసుల వారికి ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని సూర్యాపేటలో గల విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవర్శెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవాసమితి స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్య, వైద్యం కొరకు ప్రాముఖ్యత నిస్తూ సేవలు అందిస్తున్నామని తెలిపారు. విద్యలో రాణిస్తూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు శ్రీ వాసవి సేవా సమితి ద్వార సహకారం అందిస్తామని తెలిపారు.

# కాపుగల్లులో సైబర్ మోసాలపై అవగాహన

**కోదాడ ఏప్రిల్30(వుదయం)**




ఆర్బీఐ, జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కాపుగల్లు గ్రామంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ చెల్లింపులు, QR కోడ్, లాటరీ స్కామ్‌లపై ప్రజలకు వివరించారు. మోసం జరిగితే 1930కు ఫిర్యాదు చేయాలని, OTP, UPI PIN పంచుకోకూడదని సూచించారు.

ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట నాగ ప్రసాద్, ఆర్బీఐ అసిస్టెంట్ మేనేజర్ ఆర్. జయరాజ్, పిండి గణేష్ సాగర్, గ్రామ కార్యదర్శి వెంకట నారాయణ, CFL సిబ్బంది దేవరశెట్టి సత్యనారాయణ, చింతకుంట్ల సతీష్, చి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒరిజినల్ చలాన్లు మా దగ్గరే... లైసెన్స్ వేరే వారికి

**కోదాడలో బార్ లైసెన్స్ బదిలీ వివాదం**
**కోదాడ, ఏప్రిల్ 30(వుదయం)**




బార్ లైసెన్స్ బదిలీ వ్యవహారం కోదాడలో సంచలనంగా మారింది. లక్షల రూపాయలు చెల్లించినప్పటికీ లైసెన్స్ తమకు దక్కలేదని బాధితులు ఆరోపిస్తూ ఎక్సైజ్ శాఖపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.పట్టణానికి చెందిన శాఖమూరి కేశవరావు, మిర్యాల నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్‌లోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కమిషనర్‌ను కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. తమకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.బాధితుల కథనం ప్రకారం... మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన నల్లగొండ అనిత పేరిట ఉన్న 'శ్రీ చెన్నకేశవ బార్ & రెస్టారెంట్' లైసెన్స్‌ను ఈ ఏడాది జనవరిలో రూ.85 లక్షలకు కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రభుత్వ బకాయిలు చెల్లించేందుకు మార్చిలో ఎస్‌బీఐ చలానా ద్వారా రూ.42 లక్షలు చెల్లించినట్లు తెలిపారు. ఆ చెల్లింపులకు సంబంధించిన ఒరిజినల్ చలాన్లు తమ వద్దనే ఉన్నాయని వెల్లడించారు.

**"ఇది పెద్ద కుట్రే..."**

లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ బకాయిలు చెల్లించినప్పటికీ లైసెన్స్ ఇవ్వకుండా వేరే వారికి కట్టబెట్టడం వెనుక పెద్ద కుట్ర ఉందని బాధితులు ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# పట్టణ పారిశుద్ధ్యంలో ప్రజల భాగస్వామ్యం అవసరం: చైర్‌పర్సన్ కుసుమ

**కోదాడ ఏప్రిల్ 30(వుదయం)**



పట్టణ పారిశుద్ధ్యంలో ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు పిలుపునిచ్చారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 3, 4 వార్డుల్లో జరిగిన వార్డు సభల్లో మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. ప్రజల సహకారంతో కాలుష్య రహిత కోదాడగా తీర్చిదిద్దుతామని, పారిశుద్ధ్యానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మల్లీశ్వరి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు వంగూరి గోపి, సుల్తానీ సుజాత రాంబాబు, వార్డెన్ రుక్మిణి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్
# రివిజన్ (సర్)-2026 కార్యక్రమంపై సమీక్ష సమావేశం.

**ముఖ్య అతిథిగా ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ**
**పరకాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):**



పరకాల తాసిల్దార్ కార్యాలయంలో స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్ సర్ 2026 కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తహసీల్దార్ టి. విజయలక్ష్మి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె. నారాయణ హాజరై మాట్లాడారు. .2002 సంవత్సరం ఓటరు జాబితాలో పేరున్న వారిని 2025 సంవత్సరం ఓటరు జాబితాతో అనుసంధానం (మ్యాపింగ్) చేయడంపై విస్తృతంగా చర్చించారు. మ్యాపింగ్ కాని వ్యక్తుల వివరాలను ఇంటింటికి వెళ్లి సేకరించాలని, 2002 ఓటరు జాబితాను ఆధారంగా తీసుకొని వారి పేరు, తల్లిదండ్రులు లేదా తాతల వివరాలు నమోదు చేయాలని సంబంధిత బూత్ స్థాయి అధికారులకు సూచించారు. సమర్థవంతంగా అమలు చేయడానికి అందరూ సమన్వయంతో పని చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు, చౌక ధరల దుకాణాల డీలర్లు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం



**హసన్ పర్తి ఏప్రిల్30 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని టీజీ ఎన్పీడీసీఎల్ ఏడి పోడేటి అశోక్ అన్నారు. గురువారం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ లో పదవి విరమణ చేసిన సీనియర్ లైన్ మెన్ ఎనబోతుల రామ్ మోహన్ కు హసన్ పర్తి మండల విద్యుత్ ఉద్యోగులు ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు రామ్ మోహన్ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏడి అశోక్ మాట్లాడుతూ.. రామ్మోహన్ టీఎస్ ఎన్పీడీసీఎల్ లో గత 33 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలందించి అంకిత భావం, క్రమశిక్షణతో నిరాడంబర జీవితం గడిపిన మృదుస్వభావి, స్నేహశీలి, అందరి శ్రేయోభిలాషి అని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ పొందేది ఉద్యోగానికి మాత్రమే, సేవకు కాదన్నారు. వారు జీవితాంతం ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి అశోక్, ఏఈ లు శిరీష్ కుమార్, సత్యనారాయణ, తరుణ్, లైన్మెన్ లు రాజమౌళి, రవీందర్, రాజ్ కుమార్, రాజు, కిషన్, వాజిద్, రమేష్, శ్రీను, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిబిరాన్ని సందర్శించిన గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశి రాం నాయక్



**కొత్తగూడ , ఏప్రిల్30(వుదయం ప్రతినిధి):**

గురువారం కొత్తగూడ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు నిర్వహించబడుతున్న వేసవికాలం క్రీడా శిబిరాన్ని ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు దేశీరాం నాయక్ సందర్శించారు.ఈ యొక్క సమ్మర్ క్యాంపులో నేర్పించవలసినటువంటి కబడ్డీ, వాలీబాల్, కోకో, అథ్లెటిక్స్ ,హ్యాండ్ బాల్, బాస్కెట్బాల్, వ్యాయమ ఉపాధ్యాయులను సలహాలు సూచనలు అందించారు.పాఠశాల నుండి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలో పాల్గొనీ మొదటి స్థానాన్నికైవసం చేసుకున్న విద్యార్థులను అభినందించారు.ఈ సమావేశంలో డిడి తో పాటు, ఏ టీ డి ఓ కొత్తగూడ ఆర్ .భాస్కర్,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,డిప్యూటీ డి ఈ ఓ డి .సారయ్య , స్పోర్ట్స్ ఆఫీసర్ కొమ్మాలు, సీనియర్ ఉపాధ్యాయులు బి దేవిలాల్ అలాగే వ్యాయామ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పదిలో మెరిసిన కవలలు



**హర్షిత 584,హాసిని 581 మార్కులు**
**నర్సింహులపేట,ఏప్రిల్30(వుద యం ప్రతినిధి)**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన కవలలు సోదరీమణులు పదవ తరగతి ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు గొట్టిముక్కల మోహన్‌రెడ్డికవిత దంపతుల కుమార్తెలైన హర్షిత 584/600,హాసిని 581/600 మార్కులు సాధించి మెరిశారు.చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి, క్రమశిక్షణతో సాధన చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తల్లిదండ్రులు తెలిపారు.కవలలు ఇద్దరూ సమానంగా మెరుగైన మార్కులు సాధించడం విశేషం.ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు వారిని అభినందించారు.భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పదవ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన ఏకైక పాఠశాల ఎస్.పి.ఆర్

**నల్గొండ జిల్లా ఏప్రిల్ 30**



నల్గొండ పట్టణ కేంద్రంలో నేడు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో గత 21 సంవత్సరాలుగా ఎస్ఎస్సి ఫలితాలలో 100% ఫలితాలు సాధిస్తూ ఈ సంవత్సరం ఫలితాల్లో కూడా 100% ప్రథమ శ్రేణి పలితాలు 20 మంది విద్యార్థులు విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించి నల్గొండ జిల్లాలో ప్రభంజనం సృష్టించిన ఏకైక పాఠశాల ఎస్పిఆర్ హైస్కూల్లో నల్లగొండ 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థిని విద్యార్థులు బి భాగ్యశ్రీ 589 మార్కులు బి సృష్టి 587 ఎం అశ్విత 580 మార్కులు 576 అవినాష్ 576 సిహెచ్ 572 కె రితిక 571 కే వర్ష 565 ఏ ఉత్తమ్ కుమార్ 565 సిహెచ్ లక్ష్మీప్రసన్న 563 కే కార్తికేయ 564 పి శ్రీకాంత్ 562 శ్రీనిజ 562 పి క్షేత్ర నారాయణ 560 లక్ష్మీప్రసన్న 560 చిత్రీత్యాచారి 559 హిత్రిక వై సర్వజ్ఞ 559 కే మహేష్ 55 ఓంకార్ 554 అక్షయ్ రామ్ 554 అజయ్ కుమార్ 553 శార్వాన్ 5502 శివశంకర్ రెడ్డి 552 దీపక్ 5502 సృజన్ పాల్ 51 మరియు మా పాఠశాలలోని మొత్తం 189 మంది 10వ తరగతి విద్యార్థులలో 103 మంది విద్యార్థులు 500 పైగా మార్పులు సాధించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎండ్ రామ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను శుభాభినందనలు తెలిపారు ఈ ఫలితాలు కు కారకులా ఇలా అయినా మా అజ్ఞాతక బృందం విద్యార్థులను విద్యతో ప్రోత్సహిస్తూ కలిగిస్తూ ఉత్సవ పరుస్తూ సృజనాత్మకత నేర్పించేటట్టు మేము అనుసరించిన సిసిఈ విద్యాబోధన అసైన్మెంట్ సిస్టం రోజువారి వర్క్ షీట్ మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా అధ్యాపకులచే ఎప్పటికప్పుడు సరికొత్త నూతన విధానాలను విలంబింప చేయడం వల్ల ఈ ఫలితాలు సాధించామని తెలుపుతూ తల్లిదండ్రులకు ప్రోత్సాహం ఉపాధ్యాయుల మార్గదర్శకం విద్యార్థులు కృషితో ఇక ముందు కూడా ఇలాంటి విజయాలను ఎన్నో సాధించడానికి కృషి చేస్తామని దీనికి తోడ్పాటు అభినందిస్తున్న అందరికీ మా యజమానియం తరపున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ డాక్టర్ బి ఇమా వంత రెడ్డి కరస్పాండెంట్ రామ్ రెడ్డి అకాడమిక్ డైరెక్టర్ వరప్రసాద్ ప్రధానోపాధ్యాయులు ఎం అంథోని మరియు ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులకు యజమాని తరపున అభినందనలు తెలిపారు

# చిన్నారి సమస్య పై స్పందించి వారం రోజుల్లోనే హార్ట్ సర్జరీ చేయించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):**





దమ్మపేట మండలం, మొద్దులగూడెం గ్రామానికి చెందిన మల్కాపురం నాగులు మనవరాలు జ్యోత్స్న చిన్న వయసులోనే గుండె సమస్య తో బాధపడుతుంది. తన పేదరికం వలన సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతూ అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ను గండుగులపల్లి లోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి చిన్నారి గుండె జబ్బు గురించి వివరించిన వెంటనే నేనున్నాను అని అధైర్య పడవద్దని పాప ఆరోగ్యం బాధ్యత తీసుకుంటాను అని చెప్పి మాట ఇచ్చిన విధంగానే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రెండు లక్షల రూపాయలు ఎల్, ఓసి,ఇప్పించి వారం రోజుల్లో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో హార్ట్ సర్జరీ చేయించి చిన్నారి జీవితంలో వెలుగులు నింపటం జరిగింది. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజల పట్ల జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ తీసుకుని వైద్యం చేయిస్తున్నారని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కరు కూడా వైద్యం చేయించుకునే విషయంలో ఇబ్బందికి లేకుండా ఉండేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని ప్రజల సంక్షేమం పట్ల బాధ్యతగా వ్యవహరించే ప్రభుత్వం అని చిన్నారి జ్యోత్స్న ఆరోగ్య పరిస్థితి పై వెంటనే స్పందించి సర్జరీ చేయించిన జారే కి వారి కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి ):**



అశ్వారావుపేట నియోజకవర్గంలో దమ్మపేట మండలం అశ్వారావుపేట మండలం లో ఎమ్మెల్యే జారె ఆది నారాయణ విస్తృతంగా పర్యటిస్తూ పలు శుభకార్యాలలో పాల్గొన్నారు ,అశ్వారావుపేట మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కావలసిన స్థలాని మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మరియు అధికారులతో కలసి పరిశీలించారు,మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు వైద్య సేవలు,పేషెంట్లు కు కల్పిస్తున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలని, వైద్యులు సాధ్యమైనంత వరకు ప్రాథమిక వైద్యాన్ని అందించాలనీ, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పెద్ద ఆసుపత్రి కి రెఫరల్ చెయ్యాలని ఈ సందర్భంగా సిబ్బంది కు సూచించారు... అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని , మోడల్ కాలనీలోని చుట్టూరి కృష్ణయ్య ఇటీవల ప్రమాదం వలన మరణించగా ఈరోజు వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,ముచ్చిక వారి వివాహ వేడుకలో పాల్గొని ముచ్చిక నాగేష్ వెంకటలక్ష్మి దంపతుల కుమారుడు వెంకటేష్ వెడ్స్ రాజేశ్వరి లను ఆశీర్వాదించారు. తిరుమలశెట్టి వారివివాహ వేడుకలో పాల్గొని తిరుమలశెట్టి గోపాల కృష్ణ శ్రీమతి భగ్యలత దంపతుల కుమారుడు హరి సారధి వెడ్స్ కల్పన నూతన వధూవరులను ఆశీర్వదించారు,మండలంలోని జమీందార్ బంజర్ గ్రామంలో సమక్క, సారక్క వనదేవతల జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

# మే 1వ ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

ప్రతి సంవత్సరం మే 1వ తేదీని ప్రపంచవ్యాప్తంగా *అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (May Day)*గా జరుపుకుంటారు. ఈ రోజు కార్మికుల హక్కులు, వారి శ్రమకు గౌరవం, సమానత్వం కోసం సాగిన పోరాటాలకు గుర్తుగా నిలుస్తుంది. సమాజ అభివృద్ధికి కార్మికుల పాత్ర ఎంత ముఖ్యమో గుర్తుచేసే రోజు ఇది.

మే డే చరిత్రను పరిశీలిస్తే, 1886లో అమెరికాలోని Chicago నగరంలో కార్మికులు రోజుకు 8 గంటల పని సమయం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ ఉద్యమం సందర్భంగా జరిగిన Haymarket Affair సంఘటన ప్రపంచ కార్మిక చరిత్రలో కీలక మలుపు. ఆ పోరాటాల ఫలితంగా కార్మిక హక్కులపై ప్రపంచ వ్యాప్తంగా అవగాహన పెరిగింది.

భారతదేంలో కూడా మే డేకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. 1923లో Chennaiలో మొదటిసారిగా మే డే వేడుకలు నిర్వహించబడ్డాయి. అప్పటి నుండి ప్రతి సంవత్సరం కార్మిక సంఘాలు, సంస్థలు ఈ రోజును ఘనంగా జరుపుకుంటూ కార్మికుల సంక్షేమంపై చర్చలు జరుపుతున్నాయి.కార్మికులు దేశ నిర్మాణానికి పునాది. కూలీలు, రైతులు, పరిశ్రమల లో పనిచేసే వారు, నిర్మాణ రంగంలో పనిచేసే వారు - వీరందరి కృషితోనే ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగుతుంది. అయితే, ఇప్పటికీ అనేక కార్మికులు తగిన వేతనం, భద్రత, ఆరోగ్య సౌకర్యాలు వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందుకే మే డే సందర్భంగా వారి హక్కుల పరిరక్షణపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

మే డే అనేది కేవలం ఒక పండుగ కాదు; ఇది కార్మికుల పోరాటానికి ప్రతీక, సమానత్వానికి సంకేతం, శ్రమకు గౌరవం తెలిపే రోజు. సమాజం మొత్తం కలిసి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది



**-ఇ.వి. శ్రీనివాస్ రావు**
**సామాజిక వేత్త.**

# వడదెబ్బతో మహిళ మృతి

**వుదయం ,టేకుమట్ల:**



టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన సంగీ సుజాత(36) వడదెబ్బకు గురై మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల ప్రకారం.. సుజాత గురువారం రోజువారీ కూలి పనిలో భాగంగా మొక్కజొన్న చేనులో కంకులు తీయడానికి వెళ్లి పని ముగించుకుని ఇంటికి చేరుకుంది. మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో ఆమె తీవ్ర అస్వస్థతకు గురవడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే మార్గమధ్యలోనే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. మృతురాలికి భర్త రామస్వామి, ఇద్దరు కుమారులు సందీప్, ఆదిత్య ఉన్నారు. సుజాత మృతితో దుబ్యాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లతో సమావేశం.

**లైసెన్స్‌తోనే విత్తన వ్యాపారం చేయాలి.**
**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఏప్రిల్ 30.**



వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లు, కంపెనీ ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులతో అవగాహన సమావేశం 30 042026న వరంగల్‌లోని శ్రీ సాయి కన్వెన్షన్‌లో నిర్వహించబడింది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ నిర్మల, ఏ డి ఏ వరధన్నపేట నర్సింగం, ఇన్‌చార్జ్ ఏ డి ఏ నర్సంపేట నాగేష్, ఏ డి ఏ టెక్ వరంగల్ కల్పన, ఏసీబీ లు (వరధన్నపేట, నర్సంపేట, మామునూర్), అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, తెలంగాణ స్టేట్ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీనివాస్, ఎఫ్ సి ఓ ల్యాబ్ ఏడిఏ శ్రీనివాస్, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, స్టేట్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు మరియు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఏవో వరంగల్ నీలకుర్తి రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో విత్తన డీలర్లకు నాణ్యమైన విత్తనాల సరఫరా, ప్రభుత్వ విధానాలు, అమలులో ఉన్న నియమాలు మరియు చట్టాలపై విస్తృత అవగాహన కల్పించారు. నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పశువుల సంతపై వస్తున్న అపోహలు తొలగించండి



**చర్ల ఏప్రిల్ 30. (వుదయం ప్రతినిధి):**

చర్ల పంచాయతీ పశువుల సంత పాటపై వస్తున్న అపోహలను తొలగించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ కన్వీనర్ ఇర్పా. రాజు తెలిపారు. చర్ల పంచాయతీ కీ అధిక మొత్తంలో ఆదాయ వనరులు సమకూర్చడంలో అగ్రభాగం పశువుల సంత కావడం విశేషం. అలాంటి సంతపై వస్తున్న ఆరోపణలు, అపోహలను ఖండిచవలసిన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్న గిరిజన సంఘాలు. గిరిజన యువకులు ఉపాధి కోసం లక్షల రూపాయలతో పశువుల సంత పాడుకోవడం జరిగింది అలాంటి పాట ఇంకా ప్రారంభం కాకపోవడంతో తీసుకుని వచ్చిన డబ్బులకు వడ్డీ కట్టలేక అప్పుల పాలవడం జరుగుతుంది అని వాపోతున్నారు. సంతకు సరిఅయిన స్థలం కేటాయించాలని కోరారు. ఖమ్మం, మోరంపల్లిబంజర్ లో సంతలు జరుగుతన్నప్పుడు లేని అభ్యతరం చర్ల సంత పైనే ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో అధికారులు వివరణ తీసుకోవాలని తెలిపారు. ఆదివాసీ యువకులను కావాలనే ఇబ్బందులు గురిచేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల జిల్లా కలెక్టర్ దృష్టికి ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు

## ఎం.వి.ఆర్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షాలలో ఉత్తమ ఫలితాలు

**విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ కొలను పాక గీత రవికుమార్**
**నల్లగొండ జిల్లా ఏప్రిల్ 30**

నల్గొండ పట్టణ కేంద్రంలో ఎం వి ఆర్ పాఠశాలఈరోజు ప్రకటించిన పదవ తరగతి పాఠశాల ఫలితాల్లో స్థానిక ఎం.వి.ఆర్ విద్యా సంస్థల విద్యార్థిని విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు సాయి హర్ష 585 600కు సాధించి మొదటి స్థానంలో ధనుష్ రెడ్డి 581 శ్రావణి 578 మార్కులు ఉత్తమ ఫలితాలు కనపరిచారు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల నుండి హాజరైన వారు 223 మంది విద్యార్థులలో 112 మంది 550 కంటే ఎక్కువ మార్కులు సాధించినందుకు విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ కొలను పాక గీత రవికుమార్ మాట్లాడుతూ ప్రతి మా పాఠశాలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని దానికి మంచి ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రులు ప్రోత్సహించు మేము జిల్లాలో మంచి మార్పులు సాధించడం జరుగుతుందని వారు తెలిపారు

## పదవ తరగతి ఫలితాల్లో సందీప్ పాఠశాల ప్రభంజనం



**నల్లగొండ జిల్లా ఏప్రిల్ 30**

సందీప్ పాఠశాల నందు పదవ తరగతి పరీక్షలు ఫలితాలలో విజయం మోగించారు పాఠశాల నుండి హాజరైన విద్యార్థులు అందరూ శాతం ఫలితాలు సాధించడం విశేషం వై మధు శ్రీ 576 మార్కులు 600 కు పాఠశాలలో మొదటి స్థానం నిలిచారు మొత్తం విద్యార్థులలో 500 మార్కులపైగా 25 మంది సాధించారు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠతను మరింత పెంచారు పాఠశాలలో బోధిస్తున్న నాణ్యమైన ఉపాధ్యాయులు క్రమశిక్షణ ప్రత్యేకత శిక్షణ తరగతులు ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు చైర్మన్ గానుతల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఉపాధ్యాయులను మరి తల్లిదండ్రులను అభినందించారు

## పదవ తరగతి ఫలితాల్లో మరోసారి చరిత్ర సృష్టించిన ప్రేరణ స్కూల్

**నల్గొండ జిల్లా ఏప్రిల్ 30**



నల్లగొండ పట్టణ కేంద్రంలో అపజయం ఎరుగని ఫలితాలు మాకే సొంతమని మరోసారి చాటి చెప్పిన ప్రేరణ స్కూల్ విద్యార్థి విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో చరిత్ర సృష్టించే ఆలోచనలను పదును పెట్టి తెలంగాణ ఎస్ఎస్సి 2026 ఫలితాలలో జిల్లాలో టాప్ మార్కులు సాధించిన 572/ 600 మార్కులు సాధించి 500 పైగా యాభై ఒక మంది విద్యార్థులు నల్గొండ గడ్డపై అగ్రస్థానంలో నిలిచి 100% ఫలితాలలో నల్గొండలో సత్తా చాటిన మా ప్రేరణ స్కూల్ విజేతలు దేశమే విద్యలు అభివృద్ధి చెందుతుందో ఆ నిజమైన విద్యకు నిదర్శనం ప్రేరణ చదువును ఆసక్తిగా ఇద్దాం సంస్కారాన్ని బలపతం చేద్దాం అని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు ఎస్ వర్షిత 572 పి ప్రశాంత్ రెడ్డి 568 ఎం కార్తీక్ కుమార్ 568 ఐ మణిదీప్ 567 రాఘవేందర్ రెడ్డి 56 సిహెచ్ వర్షిని 42 యశ్వంత్ రెడ్డి 552 వర్షిత 552 నికిత 551 మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు అభినందించారు

## వేంసూర్ ఎస్సి హాస్టల్ విద్యార్థుల ప్రభంజనం





**సత్తుపల్లి ఏప్రిల్ 30 (వుదయం ప్రతి నిధి ):**

ఇటీవల విడుదలైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో వేంసూర్ ఎస్సి హాస్టల్ కు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరుస్తూ 500కు పైగా మార్కులు సాధించడం గర్వకారణం మాత్రమే కాకుండా, ప్రభుత్వ విద్యా వ్యవస్థకు గౌరవం తీసుకువచ్చిన విశిష్ట విజయంగా నిలిచిందని.సాధారణ పరిస్థితుల్లో నుండీకష్టపడిచదివి ఈ స్థాయికి చేరుకోవడం విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణ అచంచలమైన సంకల్పానికి నిదర్శనమని వసతి గృహ సంక్షేమ అధికారి తిమ్మిడి నాగరాజు తెలిపారు.ఈ విజయానికి పాఠశాల ఉపాధ్యాయుల సమగ్ర మార్గదర్శనం, వసతి గృహంలో కల్పించిన విద్యా వాతావరణం మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలక పాత్ర పోషించాయి అని అన్నారు .ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ విజయాన్ని మరింత పెద్ద విజయాలకు పునాది గా చేసుకోవాలని సూచించారు.

## మండల టాపర్‌గా శ్రీదీప్‌కు బీజేపీ నాయకురాలు కొండ మీరాతాయి అండ

**నాగిరెడ్డిపేట్,వుదయం**

నాగిరెడ్డిపేట్ మండలంలో పదవ తరగతి ఫలితాల్లో రంగి శ్రీదీప్ 600కు 574 మార్కులు సాధించి మండల్ టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నాడు. చీనూర్ గ్రామానికి చెందిన శ్రీదీప్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో చదువుతున్నాడు. పరీక్షల సమయంలోనే తన కన్న తండ్రి ఎసయ్యను కోల్పోయినప్పటికీ, మనోధైర్యం కోల్పోకుండా పరీక్షలు రాసి ఈ ఘన విజయం సాధించడం విశేషం. కుటుంబానికి ఆధారమైన తండ్రి మరణంతో ఇంట్లో విషాదం నెలకొన్నప్పటికీ, తన తండ్రి ఆశయాలను నెరవేర్చాలనే సంకల్పంతో ముందుకు సాగాడు. తల్లి, గురువుల ప్రోత్సాహంతో తన బాధను పక్కనబెట్టి చదువుపై దృష్టి పెట్టి ప్రతి పరీక్షను నిబద్ధతతో రాశాడు. ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ మండలంలోనే అత్యధిక మార్కులు సాధించాడు.ఈ సందర్భంగా బీజేపీ నాయకురాలు కొండ మీరాతాయి మాట్లాడుతూ, “శ్రీదీప్ జీవిత కథ ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుంది. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయినా, ఆ బాధను అధిగమించి తన లక్ష్యాన్ని సాధించాడు. కష్టాలు ఎంత పెద్దవైనా, మనసులో దీక్ష ఉంటే విజయాన్ని అందుకోవచ్చని ఈ బాలుడు నిరూపించాడు. తన తండ్రి కలలను నిజం చేయాలనే సంకల్పమే ఈ విజయానికి కారణం. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను. అతని చదువుకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను” అని అన్నారు.ఈ సందర్భంగా ఆమె శ్రీదీప్‌ను శాలువాతో సత్కరించి రూ.3000 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మండల్ టాపర్‌గా నిలిచిన తన కుమారుడు శ్రీదీప్‌ను తల్లి అక్కున చేర్చుకుని ఆనందంతో మిఠాయిలు తినిపించారు.



# గంటి శ్రీరామమూర్తికి ఘన వీడ్కోలు



**మంథని, వుదయం ప్రతినిధి :**

పంచాయతీ రాజ్ శాఖలో సుమారు 35 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ గంటి శ్రీరామమూర్తికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిచెర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి ఆయన సేవలను కొనియాడుతూ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ గంటి శ్రీరామమూర్తి తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో నిబద్ధతతో, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచారని పేర్కొన్నారు. ముఖ్యంగా మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కార్యాలయ పనులను క్రమశిక్షణతో నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

**నిజాయితీకి నిదర్శనం – సేవలకు గుర్తింపుగా సత్కారం**

పదవీ విరమణ సందర్భంగా గంటి శ్రీరామమూర్తిని శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థాన స్మారక షీల్డ్‌ను అందజేసి ఆయన సేవలను గౌరవించారు. ఈ షీల్డ్‌ను అందజేయడం ఆయన పట్ల తమకు ఉన్న గౌరవానికి ప్రతీక అని సర్పంచ్ పేర్కొన్నారు.

**ఆయురారోగ్యాలతో శేష జీవితం గడపాలని ఆకాంక్ష**

శ్రీరామమూర్తి పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించాలని సర్పంచ్ బండి స్వామి మరియు ఇతరులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, కారోబార్ అజ్మత్ అలీ, పాల్గొన్నారు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు మరియు గ్రామస్థులు పాల్గొని గంటి శ్రీరామమూర్తికి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా పిట్ట రాజారావు నియామకం

**జన్నారం, వుదయం విలేఖరి)**

భారతీయ జనతా పార్టీ జన్నారం మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా పిట్ట రాజారావు నియమితులయ్యారు. గురువారం రోజున నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. జన్నారం మండలంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటంలో రాజారావు చురుకైన పాత్ర పోషిస్తారని జిల్లా నాయకత్వం ఆకాంక్షించారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్‌కు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్‌కు, మండల అధ్యక్షులు మధుసూదన్ రావుకు రాజారావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. రాజారావు నియామకం పట్ల మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## బాలికపై లైంగిక దాడి: నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు



**జన్నారం, (వుదయం విలేఖరి)**

ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి తెలిపారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం,బాధితురాలు వేసవి సెలవుల నిమిత్తం తన పిన్ని, బాబాయి ఇంటికి వచ్చింది. ఈ సమయంలో కవ్వాల్ గ్రామానికి చెందిన డోంగరి లక్ష్మణ్ వయస్సు 20 సం., బాధితురాలితో ఫోన్‌లో పరిచయం పెంచుకున్నాడు. ఫోటోలు తీసి వాటిని సోషల్ మీడియాలో, కుటుంబ సభ్యులకు చూపిస్తానంటూ బెదిరించి, కుటుంబ సభ్యులు లేని సమయంలో బాధితురాలిపై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

బాధితురాలు తన కుటుంబ సభ్యులకు విషయం తెలపగా, బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జన్నారం ఎస్ఐ కేసు నమోదు చేశారు.లక్షెట్టిపేట సీఐ నిందితుడిని అదుపులోకి తీసుకొని, రిమాండ్ నిమిత్తం లక్షెట్టిపేట కోర్టుకు తరలించారు.నిందితుడిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సిఐ రమణమూర్తి, ఎస్సై జి. ఉదయ్ కిరణ్, పోలీసు కానిస్టేబుల్లు ఉన్నారు.

# శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

**అదిలాబాద్, వుదయం ప్రతినిధి:**

కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ పాల్గొన్నారు. వరంగల్ రీజియన్‌కు చెందిన మున్సిపల్ చైర్ పర్సన్లు, మేయర్లకు మున్సిపల్ పరిపాలన, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్, శానిటేషన్, చెత్త సేకరణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ ఆదాయ వనరుల పెంపు, ట్రేడ్ లైసెన్సులు, ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ వసూళ్లు, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. లైట్లు, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులు తెలిపారు. మున్సిపాలిటీల్లో ఎదురయ్యే సమస్యలను నేరుగా తెలియజేయాలని శ్రీదేవి మేడం సూచించారు



## శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి



**మంచిర్యాల /రామకృష్ణాపూర్ ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి)**

కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో క్యాతన్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యా రాణి పాల్గొన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్లు, మేయర్లకు మున్సిపల్ పరిపాలన, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్, శానిటేషన్, చెత్త సేకరణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ ఆదాయ వనరుల పెంపు, ట్రేడ్ లైసెన్సులు, ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ వసూళ్లు, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. లైట్లు, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులు తెలిపారు. టెక్నాలజీగా ఎదురయ్యే సమస్యలను తెలియజేయాలని డాక్టర్ టి.కె.శ్రీదేవి ఐఏఎస్ సూచించారు.

చివరిగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి క్యాతన్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి మాట్లాడుతూ...

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి ప్రోగ్రాములు చాలా ఉపయోగకరంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మాలాంటి నూతనంగా ఎన్నికైన వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

## జనగణనలో పాల్గొనాలని ప్రజలకు ఎమ్మెల్యే పిలుపు

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి):**

కాగజ్‌నగర్: జనగణన2027లో వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు

కాగజ్‌నగర్ పట్టణంలోని తన నివాసంలో నిర్వహించిన జనగణన2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకున్నారు. జాతి నిర్మాణంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం జనగణన2027 నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ తిరుపతి, టీపీబీవో ప్రీతమ్ పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు ఆవేదనకు లోనుకావొద్దు

**జన్నారం, (వుదయం విలేఖరి)**



పదవ తరగతి పరీక్షా ఫలితాల నేపథ్యంలో కొంతమంది విద్యార్థులు ఆవేదనకు లోనవుతున్నట్లు గమనించబడిందని జన్నారం ఎస్ఐ జి.ఉదయ్ కిరణ్ పేర్కొన్నారు. గురువారం రోజున ఆయన మాట్లాడుతూ.. పరీక్షల్లో అనుకున్న ఫలితాలు రాకపోయినా, అది జీవితానికి అంతం కాదని,విద్యార్థులు ఎలాంటి నిరుత్సాహానికి, ఆవేశపూరిత నిర్ణయాలకు లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. జీవితంలో అనేక అవకాశాలు ఉన్నాయని, కష్టపడి మళ్లీ ప్రయత్నిస్తే తప్పక విజయాన్ని సాధించవచ్చని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు మానసిక బలం కల్పించి,వారికి అండగా నిలవాలని కోరారు.పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి భావాలను అర్థం చేసుకోవాలన్నారు. ఒత్తిడిలో ఉన్నట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా సహాయక సేవలను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

## ప్రజా సేవలో తరించడం గొప్ప వరం

### మంథని డిఎం వి. శ్రావణ్ కుమార్



**మంథని, ఏప్రిల్ 30:**

ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది ఒక అనివార్యమైన, కీలకమైన ఘట్టమని మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ (డిఎం) వి. శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మంథని బస్సు డిపోలో కండక్టర్ సల్వాజీ సత్యనారాయణ ఏడీసీ (ADC) పేరం మల్లయ్యల పదవీ విరమణ కార్యక్రమాన్ని తోటి ఉద్యోగులు, కార్మికులు అత్యంత వైభవంగా నిర్వహించారు.

నిబద్ధతకు నిదర్శనం.. అందరి మన్ననలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం పాటు ఆర్టీసీ సంస్థలో ఉంటూ, నిరంతరం ప్రజలకు సేవలందించడం అదృష్టమని కొనియాడారు. సత్యనారాయణ మరియు మల్లయ్యలు తమ విధి నిర్వహణలో ఎంతో క్రమశిక్షణతో ఉండేవారని, ప్రయాణికులతోనూ, తోటి సిబ్బందితోనూ ఎంతో స్నేహపూర్వకంగా ఉంటూ అందరి గౌరవాన్ని పొందారని ప్రశంసించారు. రిటైర్ అవుతున్న ఉద్యోగుల శేష జీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో గడవాలని ఆయన ఆకాంక్షించారు.

ఆత్మీయ వీడ్కోలు భోజన ఏర్పాట్లు

ఉద్యోగ విరమణ పొందుతున్న సత్యనారాయణ, మల్లయ్యలను డిఎం మరియు కార్మిక నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ తోటి కార్మికులకు, బంధుమిత్రులకు సామూహిక భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. పాల్గొన్న ముఖ్యులు: ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ రెడ్డి, డిప్యూటీ సూపర్డెంట్ సుజాత, మెకానికల్ సూపర్ ఇక్బాల్, కార్మిక నాయకులు కేకే రెడ్డి, వెంగలదాసు ఐలయ్య, దండే సదానందం, గోపాల్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పుష్కర్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి:**

ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన పుష్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు. ఆధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మవ్యాధులు, మహిళా వైద్యం, సాధారణ వైద్యం, శస్త్రచికిత్సలతో పాటు హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి ప్రత్యేక వైద్య సేవలు స్థానికంగానే లభించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజలు చికిత్స కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇలాంటి ఆధునిక ఆసుపత్రులు ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. ఆసుపత్రిలో డా. రాహుల్ పుష్కర్ - MBBS, MD (DVL) ఆధ్వర్యంలో చర్మవ్యాధుల చికిత్సలు అందించబడుతుండగా, డా. ఎం. విజయలక్ష్మి రాహుల్ - MBBS, MS (OBG), SVMC మహిళా వైద్య సేవలను అందించనున్నారు. నిపుణులైన వైద్యులతో సమగ్ర వైద్య సేవలు అందించనున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మండల్ టాపర్‌గా నిలిచిన శ్రీదీప్‌కు పోలీసుల సన్మానం

**నాగిరెడ్డిపేట్,వుదయం**

నాగిరెడ్డిపేట్ మండలంలో పదవ తరగతి ఫలితాల్లో రంగి శ్రీదీప్ 600కు 574 మార్కులు సాధించి మండల్ టాపర్‌గా నిలిచాడు. చీనూర్ గ్రామానికి చెందిన ఆయన తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి.మొదటి పరీక్ష రోజునే తండ్రి మరణించినప్పటికీ ఆ దుఃఖాన్ని దిగమింగుకుని మిగతా పరీక్షలను రాసి మండల టాపర్‌గా నిలవడం ఆయన పట్టుదలకు నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా శ్రీదీప్‌ను ఎస్సై భార్గవ్ గౌడ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది సన్మానించారు.

## సేంద్రియ సాగు వైపు రైతులను దారి చూపిన శాస్త్రవేత్తలు



**నాగిరెడ్డిపేట్, వుదయం**

మండలంలోని మాటూర్ గ్రామంలో సేంద్రియ వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిన “రైతు ముంగిట్లో” కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ రెడ్డి, డాక్టర్ రేవంత్ నాదన్ రైతులతో మాట్లాడి పలు ముఖ్య అంశాలపై సూచనలు చేశారు. ముఖ్యంగా యూరియా వినియోగాన్ని తగ్గించడం, అధికంగా రసాయనాలు వాడడం వల్ల కలిగే నష్టాలు, పంట మార్పిడి విధానాలు, నీటి ఆదా పద్ధతులు, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాల సాగు వంటి విషయాలపై వివరించారు. అలాగే సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శోభ, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ కుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మణ్ ఠాగూర్, గ్రామ సర్పంచ్ భాగ్య సతీష్, ఉప సర్పంచ్ సత్యనారాయణ, కార్యదర్శి రవీందర్‌తో పాటు రైతులు సుభాష్ రెడ్డి, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు చేయాలంటూ.. జన్నారంలో బీజేపీ కిసాన్ మోర్చా ధర్నా



**జన్నారం, ఏప్రిల్ 30(వుదయం విలేకరి)**

జన్నారం మండల రైతుల వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ జన్నారం మండల కేంద్రంలో గురువారం రోజున ప్రధాన రహదారిపై భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పేరుతో, ఇతర కారణాలతో కొనుగోలు చేయకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు ఆరోపించారు.వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని, లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్, మండల అధ్యక్షుడు మధుసూదన్,జిల్లా నాయకులు కొంతం శంకరయ్య, మాజీ అధ్యక్షుడు గోలి చందు, బద్రి నాయక్, కిసాన్ మోర్చా నాయకులు,బీజేపీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**జన్నారం, ఏప్రిల్ 30(వుదయం విలేఖరి)**

ధర్మారం గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు.సహకార శాఖ సీనియర్ కోఆపరేటివ్ ఇన్స్పెక్టర్ వెట్టెం రాజేందర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. గ్రామపంచాయతీ వద్ద నిర్వహించిన సమావేశంలో సంఘ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పందిరి నడిపి భీమయ్య, ఉపాధ్యక్షులు గా పందిరి నరసయ్య,కార్యదర్శి గా చిట్యాల భీమయ్య,కార్యవర్గ సభ్యులు గా పందిరి లచ్చన్న,చిట్యాల పెద్ద భీమలింగు,గుమ్మల చంద్రయ్య,పందిరి లింగయ్య,చిట్యాల భీమయ్య,పందిరి పెద్ద భీమయ్య లను ఏనుకున్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి గ్రామస్తులు, సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు పందిరి నడిపి భీమయ్య తెలిపారు.

## విజయం సాధించాలంటే పోటీ భావన అవసరం




**నాగిరెడ్డిపేట, వుదయం:**

గోపాల్‌పేటలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎస్ఎస్‌సి టాపర్లకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెరుపల్లి సాయిబాబా మాట్లాడుతూ, విద్యార్థులు విజయాన్ని సాధించాలంటే పోటీ భావన ఎంతో అవసరమని పేర్కొన్నారు. లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో పాటు పట్టుదల ఉండాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా మండలంలోని 7 పాఠశాలలకు చెందిన 14 మంది టాపర్లను సన్మానించి, వారికి బ్యాగులు మరియు డిక్షనరీలను అందజేశారు. మండల టాపర్‌గా నిలిచిన శ్రీదీప్‌కు ప్రత్యేకంగా రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు.విద్యార్థులకు ప్రోత్సాహం అందించినందుకు పెరుపల్లి సాయిబాబా మరియు ఇతర అతిథులకు ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాల్‌పేట సర్పంచ్ వంశీ కృష్ణ గౌడ్, బారసా మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,కేజీబీవీ ఎస్ఓ గీత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల గణనలో నేతకాని కులాన్ని విస్మరించారు: ప్రసాద్ నేత



**జన్నారం, ఏప్రిల్ 30(వుదయం విలేఖరి)**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కులాల వారీ జనాభా గణాంకాలలో నేతకాని కులాన్ని విస్మరించడాన్ని వ్యతిరేకిస్తూ నేతకాని కులస్తులు జన్నారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.SCT ఛైర్మన్, TNMVS రాష్ట్ర అధ్యక్షులు, OUJAC సాయిని ప్రసాద్ నేత ఆధ్వర్యంలో నేతకాని కుల సంఘం నాయకులు మండల తహసీల్దార్ బక్కయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఏ కులానికి రాని సమస్య నేతకాని కులానికి రావడం యాదృచ్ఛిక చర్య కాదని, కుట్రపూరిత చర్య అని ఆరోపించారు. నేతకాని కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్, మహమ్మదాబాద్ గ్రామ సర్పంచ్ రామటంకి శంకర్, మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్, మండల కార్య నిర్వహణ అధ్యక్షులు జాడి వెంకట్, విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్, పట్టణ కమిటీ అధ్యక్షులు దుర్గం వసంత్, సిఐటియు నాయకులు కూకటికారి బుచ్చయ్య,కుల సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**జన్నారం,ఏప్రిల్30 (వుదయం విలేకరి )**

జన్నారం డివిజన్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఇంధనపెల్లి ఎఫ్‌ఆర్వో లక్ష్మీ నారాయణ తెలిపారు. ఎఫ్.డి.ఓ రామ్మోహన్ కు వచ్చిన సమాచారం మేరకు ఇంధనపెల్లి సెక్షన్ పరిధిలోని పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించగా వాగులు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు కనిపించడంతో వాటిని పట్టుకొని రేంజ్ కార్యాలయానికి తరలించామన్నారు.



# గత ఏడాది వరద నష్టపరిహారం ఎక్కడ?

- ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమైనాయి.?ప్రజల ప్రశ్న
- వరద బాధితులకు ఇచ్చిన హామీలు మరిచారా?
- అధికారులు మరిచారా? ప్రభుత్వంఈ విషయాన్ని పట్టించుకోరా? అంటున్న ప్రజలు.
- మరోనెలపోతే మళ్ళీ వరదలు ప్రారంభం,ప్రజలు ఆందోళన.



వి ఆర్ పురం ఎప్రియల్ 30 వుదయం న్యూస్: పోలవరం జిల్లా వి ఆర్ పురం మండలంలో గత 2025 వ సంవత్సరం వరదలు కారణంగా పలు గ్రామాల ప్రజలు సర్వం కోల్పోయిన సంగతి ప్రభుత్వం కు, అధికారులకు తెలిసినదె కానీ ఇంతవరకు ఎవరికి నష్టపరిహారం ఇవ్వలేదు అంటూ వరద బాధితుల వాపోతున్నారు.మళ్ళీ వరదల కాలం రాబోతుంది అని ప్రభుత్వం ముందుగానే చర్చ సమావేశాలు సిద్ధం చేస్తున్నారు.చింతూరు ఐ టిడిఏ లో స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో,తాసిల్దార్లతో, ఎంపీడీవోలతో, వివిధ శాఖలకు సంబంధించిన ఇంజనీర్లతో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ఈ సంవత్సరం వరదలను ఎదుర్కొనే విధంగా ముందస్తు చర్యలు చేపట్టేందుకు సంబంధించిన సమావేశం పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరదలు ఏప్పుడు వచ్చిన ఎదుర్కొనే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను సిబ్బందిని సిద్ధం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

వరదలు ఎప్పుడు వచ్చినా మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం ముందుగానే సిద్ధం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

వరదలకు ముందు లాంచీలు, కంట్రీ బోట్లు, ఆయిల్ తదితరవి సిద్ధం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.గతంలో వరదలలో పనిచేసిన అధికారులను ఏవిధంగా వరదల సమస్యలు ఏవిధముగా పరిష్కరించారు ఎలాంటి ఏర్పాట్లు చేసింది కొన్ని శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. భద్రాచలంనుండి వరదలకు సంబంధించి ఏలాంటి వార్నింగులు వచ్చిన వెంటనే వరద ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి, అదేవిధంగా వరదలకు సంబంధించిన పునరావాస కేంద్రాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నారు అని ఆయన ఆరా తీశారు. అదేవిధంగా వచ్చే సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులందరికీ ప్రభుత్వ నిబంధన ప్రకారం వివిధ శాఖలకు సంబంధించిన అధికారుల సహాయ సహకారాలతో సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.

పోలవరం జిల్లాలో ప్రజలందరికీ మంచి పరిపాలన అందించే విధంగా మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో ఏపీ ఓ జనరల్ రామ తులసి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆంజనేయులు, వై వెంకటేశ్వర్లు, బాలకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, పి హెచ్ ఓ ముత్తయ్య, సిడిపివో జయలక్ష్మి, ఏవో కే సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మురళి, రత్నరాజు,డి ఈ లు సూర్య ప్రకాష్, ఆశ్రిత, తదితరులు పాల్గొన్నారు.

## SSC ఫలితాలలో వరుసగా మూడవసారి 100% ఉత్తీర్ణత



ఆత్మకూరు రూరల్ చేజర్ల (వుదయం ప్రతినిధి): ఏప్రిల్ 30వ తేదీ చేజర్ల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో చేజర్ల మండలం ఆదురుపల్లి శ్రీ త్రికోటేశ్వర విద్యాలయం విద్యార్థులు వరుసగా మూడు సంవత్సరాలు 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాస్థాయిలో ఏకైక విద్యాసంస్థగా ప్రభంజనం సృష్టించారని, 21 మందికి 21 మంది ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించారని ఆ పాఠశాల కరస్పాడెంట్ నరసారెడ్డి, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. మొత్తం 600 మార్కులకు గాను 589 కనక మవంతిక,589 రితిక, 581 దీక్షిత, 575 జ్యోత్స్నప్రియ, 572 జాహ్నవి, 555 మోక్షిత సాధించారు. గ్రూప్ సబ్జెక్టులైన గణితం మరియు సాంఘిక శాస్త్రం లో 100 కి 100 మార్కులు సాధించారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించడానికి కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనని ప్రిన్సిపాల్ కృష్ణ చైతన్య, ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు, కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10 వతరగతి ఫలితాల్లో నాగలవేటూరు జడ్పి పాఠశాలల విద్యార్థులు జిల్లా ఫస్ట్.



ఆత్మకూర్ రూరల్ చేజర్ల (వుదయం ప్రతినిధి) ఏప్రిల్ 30వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో చేజర్ల మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 173 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా, వారిలో 154 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై మంచి ఫలితాలను సాధించారు. విశేషంగా, ఉత్తీర్ణులైన విద్యార్థులలో 56 మంది 500కి పైగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ నాగులవెల్లటూరు విద్యార్థిని కొర్రకూటి యశ్విత 595 మార్కులతో సాధించగా, ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ తూర్పుపల్లి విద్యార్థిని గంగవరం వైష్ణవి 592 మార్కులతో పొందారు. తృతీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ మాముడూరు పాఠశాల విద్యార్థి చీకుర్తి వెంకట మహిధర్ 590 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరినీ మండల విద్యాశాఖాధికారులు హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికా యూనివర్సిటీకి ఎంపిక



అలంపూర్ ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి): గద్వాల జిల్లాలో ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సంధ్య పోగు ప్రకాశం కూతురు సంధ్యపోగు ప్రసన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రస్తుతం చదువుతుంది. ఈ విద్యా సంవత్సరం యు.ఎస్ అమెరికాలో ఆంత్రోపాలజీ లో పిహెచ్డి సీటు వచ్చింది. ఈ విషయాన్ని తెలుసుకున్న అల్లంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ప్రసన్నకు శాలువా తో సత్కరించడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున పై చదువులకు కావలసిన సహాయాన్ని తప్పక అందించడానికి కృషి చేస్తానని, నా గ్రామ వాసిగా ఇంతటి స్థాయికి ఎదిగి పేరు ప్రఖ్యాతలు తెచ్చినందుకుగాను నా వ్యక్తిగతంగా ప్రసన్న కు చేయూతనందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, జిల్లా నాయకులు, తాలూకా నాయకులు, మండల నాయకులు, ప్రసన్నకు అభినందనలు తెలియజేశారు.

## ఫలితాల వేళ పిల్లల వెంటే ఉండండి: తల్లిదండ్రులకు ఆత్మకూరు సీఐ గంగాధర్ సూచన.



ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) ఏప్రిల్ 30వ తేదీ పదవ తరగతి ఫలితాల విడుదల నేపథ్యంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు సిఐ గంగాధర్ సూచించారు. ఫలితాలు ఎలా వచ్చినా పిల్లలకు అండగా నిలవాలని తక్కువ మార్కులు వచ్చిన ఫెయిల్ అయిన వారిని మందలించవద్దని ఆయన కోరారు. తక్కువ మార్కులు వస్తే వచ్చే ఏడాది మెరుగైన ఫలితాలు కోసం ప్రయత్నించాలని ధైర్యం చెప్పాలని హితవు పలికారు విద్యార్థులు కూడా ఆందోళన చెందకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.

## జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి ని హత్య చేసిన నిందితులను ఎన్కౌంటర్ చేయాలి

- జర్నలిస్టులకు ప్రభుత్వాలు పూర్తి భద్రత కల్పించాలి.
- జర్నలిస్ట్ భద్రత కోసం పటిష్టమైన చట్టాలు రూపొంచాలి.
- జర్నలిస్ట్ మీద చేయి వేయాలంటేనే భయపడేలా చట్టం రూపొందించాలి



గూడూరు, ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి): చిత్తూరు జిల్లా వి.కోటలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి హత్య అత్యంత దారుణమని ఈ ఘటన ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పుగా నిలుస్తోందని గూడూరు కు చెందిన వెటర్న్ జర్నలిస్ట్ ఇసక పల్లి శివప్రసాద్ శర్మ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా పిలువబడే జర్నలిజం రోజురోజుకీ తన స్వేచ్ఛను కోల్పోతూ ప్రమాదంలో పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, హత్యలు జరుగుతున్నాయి అనడం అత్యంత ఆందోళనకరమని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి హత్యను కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడిగా కాకుండా నిజాన్ని వెలికితీసే మీడియా స్వేచ్ఛపై జరిగిన దాడిగా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితులను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా కఠిన శిక్షలు విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మీడియా ప్రతినిధులు భయపడకుండా తమ విధులు నిర్వహించేలా అనుకూల వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిజం స్వేచ్ఛను కాపాడటం ప్రతి ప్రభుత్వానికి బాధ్యత అని లేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా గుర్తింపు పొందిన జర్నలిజం రోజురోజుకీ ప్రమాదంలో పడుతోందని, నిజాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న హింసాత్మక ఘటనలను కట్టడి చేయడానికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ప్రభుత్వాలు పూర్తి భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని వారి విధుల నిర్వహణలో ఎటువంటి ఆటంకాలు లేకుండా రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. జర్నలిస్టుల భద్రత కోసం పటిష్టమైన చట్టాలు రూపకల్పన చేయాలని జర్నలిస్ట్‌పై చేయి వేయాలంటేనే భయపడేలా కఠిన నిబంధనలు అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

## అయిజ మున్సిపాలిటీకి కమిషనర్‌గా చంద్రశేఖర్ నియామకం



అలంపూర్ ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి): అయిజ మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా పి. చంద్రశేఖర్ నియమితులయ్యారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

పరిపాలనలో అనుభవం కలిగిన ఆయన నియామకంతో మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉందని అయిజ పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

## పోరండ్ల సర్పంచ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల సర్పంచ్ నక్క హరీష్ ప్రమాదవశాత్తు గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ పరామర్శలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి నాయకులు బాల ముకుందం మండల సర్పంచుల ఫోరమ్ కట్ట రాజేందర్ సర్పంచ్ లు బొడ్డు దామోదర్ గుంటి రవి నాయకులు అరె రవి నాగిరెడ్డి గంగారెడ్డి ఉప సర్పంచ్ ముద్దం మల్లేశం రంజిత్ మాజీ సర్పంచ్ శేఖర్ శేఖర్ రాము గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం ప్రధాన వాగుపై నాణ్యత లేని అప్రోచ్ బిడ్జి పనులు.

- 35 గ్రామాలకు ప్రధాన దారి నాణ్యత తో నిర్మాణం జరగాలి ఎం పి పి కారం లక్ష్మి.
- అన్నవరం వాగుపై అప్రోచ్ బ్రిడ్జి రెండు సార్లు నిర్మాణం ఫలితం సున్యం.
- ప్రభుత్వ ధనం వృధా చేస్తున్నారు అంటున్న మండలం ప్రజలు
- ఎప్పటిలాగే లో లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టిన ప్రభుత్వం.



వి ఆర్ పురం ఎప్రియల్ 30 (వుదయం ప్రతినిధి): పోలవరం జిల్లా వి ఆర్ పురం మండలంలో అన్నవరం ఉమ్మడివరంమధ్యలో ఉన్న ప్రధాన వాగు పై ఉన్న బ్రిడ్జి కూలిపోయి సుమారు మూడు సంవత్సరాలు ఐయింది.మండలంలో 30 గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు. నమన్యలు ఎదుర్కొన్నారు.ఎట్టకేలకు వాగు పై అప్రోచ్ బ్రిడ్జి నిర్మాణం జరిగింది.ఎదో ఒకటి కట్టారు అని ప్రజలు అనుకున్నారు.బ్రిడ్జి కట్టిన కొద్దీ కాలానికే కూలిపోయింది.మళ్ళీ మొదట స్థితి వచ్చింది.ఈ వాగుపై లో లెవల్ బ్రిడ్జి కట్టిన ఉండదు అని కొంతమంది చెప్పిన అధికారులు మగోడు పట్టించుకోలేదు అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తి పరుస్తున్నరు. ఇదే వాగుపై రెండోవ సారి అప్రోచ్ బ్రిడ్జి ఏర్పాటు చేశారు అదికూడా అంతంత మాత్రంగానే కట్టారు అంటున్న మండల ప్రజలు. ఇప్పుడు ఇదే వాగుపై 3వ సారి బ్రిడ్జి నిర్మాణం జరుగుతుంది. అదికూడా లో లెవల్ గా బ్రిడ్జి నిర్మిస్తున్నారు ఇదికూడా ఎంతోకాలం ఉండదు అంటున్నా మండల ప్రజలు. ఈ వాగులోకి దారపల్లి,సూది గుట్ట, బురుగువాడ ఇక పలు గ్రామలనుండి వరద నీరు అతి వేగంగా ప్రవసిస్తూ చెట్లు పెద్ద కర్రలు ఆ వరదల్లో కొట్టుకొచ్చి బ్రీడ్జి కి అడ్డుపడతాయి దీని వళ్ళ తక్కువ లెవల్ బ్రిడ్జి కడితే మళ్ళీ కూలిపోయే అవకాశం ఉంటుంది కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, మరో సారి ప్రభుత్వం ధనం వృధా కాకూడదని మండల ప్రజలు మీడియాకి తెలియ పరిచారు.

## మోటారు మర్చెంటు వారి దాతృత్వానికి గద్దె ప్రశంశలు

- ప్రభుత్వ ఆసుపత్రాలో విశ్రాంతి షెల్టర్ ప్రారంభోత్సవం



విజయవాడ ఏప్రిల్ 30 వుదయం ప్రతినిధి :- ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) వారు ప్రతి నిత్యం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయార్థం వచ్చేవారి కొరకు రూ. 7.5 లక్షల ఖర్చుతో విశ్రాంతి షెల్టర్ నిర్మించి ఇవ్వడం ఎంతో అభినందించదగ్గ విషయమని తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ ప్రశంశించారు. గురువారం ఉదయం విజయవాడలోని ప్రభుత్వ ఆసపత్రిలో ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) వారు నిర్మించి ఇచ్చిన విశ్రాంతి షెల్టర్ ప్రారంభోత్సవం జరిగింది.

ఈ కార్యక్రమములో తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లడుతూ మర్చెంట్స్ అసోసియేషన్ వారి దాతృత్వాన్ని కొనియాడారు. రోగులు, వారితో వచ్చేవారి సౌకర్యార్థం ఇలా నిర్మించి ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ షెల్టర్ ఎంతోమందికి ఉపకరిస్తుందన్నారు.

అసోసియేషన్ నిరంతరం ఏదోఒక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ఉంటుందని తెలియజేస్తూ ప్రజలకు సాయపడాలనే వారి సహృదయతను కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గంగాధర్ మాట్లాడుతూ షెల్టర్ నిర్మాణం కొరకు మోటారు మర్చెంటు అసోషియేషన్ వారిని సంప్రదించగానే వారు వెంటనే నిర్మించి ఇచ్చినందుకు అమ్మ సంస్థవారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ షెల్టర్ నిర్మాణం వల్ల రోగులు మరియు వారి సహాయకులకు ఎండ, వానల నుండి రక్షణగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ అధ్యక్షులు గారపాటి సతీష్ బాబు, జనరల్ సెక్రటరీ సుంకర చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు గారపాటి విజయకుమార్, బొబ్బా నారాయణరవు, యార్లగడ్డ సుబ్బారావు మరియు వడ్లమూడి వెంకటేశ్వరరావు, సినియర్ సిటిజన్ ఫోరం సభ్యులు, మరియు హస్పిటల్ ఆర్.ఎం.ఒ. మరియు సిబ్బంది పాల్గోన్నారు..

## పదవ తరగతి ఫలితాలలో మండల టాపర్ గా గాండ్ల అఖిల్ సాయి

- ఇంజనీర్ కావాలన్నాదే లక్ష్యం



గద్వాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి): బుధవారం వెలువడిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల పరిధిలో అమరవాయి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు గాండ్ల నాగరాజు, వనిత దంపతుల కుమారుడు గాండ్ల అఖిల్ సాయి ఉత్తమ ప్రతిభ కనపరిచారు. అఖిల్ సాయి 600 మార్కులకు గాను 561 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడని మండల విద్యాధికారి శివ ప్రసాద్ పేర్కొన్నారు. అలాగే జెడ్పి ఉన్నత పాఠశాలలో 97 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 95 మంది ఉతిర్ణత సాధించినట్లు ఎంఇఓ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించినందుకె ఈ ఫలితాలు సాధించడం సాధ్యం అయ్యిందని అన్నారు.

అఖిల్ సాయి ఇంటర్ లో ఎంపీసీ గ్రూప్ తీసుకుంటానని మంచి మార్కులు సాధించి, భవిష్యత్తులో ఐఐటీ ఇంజనీర్ కావడమే తన లక్ష్యం అన్నాడు. మా పిల్లలను కష్టపడి చదివించి ఉన్నత స్థానంలో ఉంచుతామని తల్లి తండ్రులు తెలిపారు. ఈ సందర్బంగా అఖిల్ సాయి కి అధిక సంఖ్యలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బంధువులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు చరవాణి లో శుభాకాంక్షలు తెలిపారు.